# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

మంగళవారం 31 అక్టోబర్ 2023 | MANCHERIAL KUMURAM BHEEM ASIFABAD | పేజీలు : 12
TUESDAY, OCTOBER 31, 2023 | | PAGES




## బీఆర్‌ఎస్‌లోకి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు

### కేటీఆర్ సమక్షంలో చేరిన రమాదేవి

**నిర్మల్ జిల్లా బీజేపీ** అధ్యక్షురాలు పడకంటి రమాదేవి బీఆర్‌ఎస్‌లో చేరారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ముథోల్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ ఉన్నారు. *- భైంసా, అక్టోబర్ 30*




ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్‌ఎస్‌ఎస్ పేరిట ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, చిత్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత

# సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్‌ఎస్‌ఎస్

### హస్తం పార్టీని కాపాడాలని నాయకులు, కార్యకర్తల ఆందోళన బాట

- ఆదిలాబాద్ పట్టణ సభకు వేలాదిగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు
- ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త కంది శ్రీనివాస్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంపై ఆగ్రహజ్వాల
- అధిష్టానం అమ్ముకుంటే.. ఆయన టికెట్ కొనుక్కున్నారు..
- చనిపోతే ఆర్‌ఎస్‌ఎస్ కండువా కప్పాలన్న వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని మండిపాటు
- ఆదిలాబాద్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా సంజీవరెడ్డిని నిలపాలని నిర్ణయం
- బోథ్ టికెట్ వన్నెల అశోక్‌కు కేటాయించడంపై నిరసన జ్వాలలు
- ఇచ్చోడలో నరేశ్ జాదవ్, ఆడే గజేందర్ ఆధ్వర్యంలో వేలాది మందితో ర్యాలీ
- ఆదిలాబాద్, బోథ్ అభ్యర్థులను మార్చకపోతే రాజీనామాలు చేస్తాం..
- పారాచ్యూట్ నేతలకే ప్రాధాన్యత ఇచ్చి సీట్లు ఇచ్చారని ఆరోపణ


.. వివరాలు 2లో


**ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్** టికెట్ల విషయంలో అగ్గి రాజుకుంది. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తున్న వారిని కాదని.. ఎన్ఆర్ఐ కంది శ్రీనివాస్‌రెడ్డికి సీటు కేటాయించడంపై అట్టుడికింది. ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సోమవారం జిల్లాకేంద్రంలో 'సేవ్ కాంగ్రెస్ ఫ్రం ఆర్‌ఎస్‌ఎస్' పేరిట అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. 'తాను చనిపోతే ఆర్‌ఎస్‌ఎస్ కండువా కప్పాలన్న వ్యక్తికి కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఎలా కేటాయించిందని నాయకులు, కార్యకర్తలు ప్రశ్నించారు. కాంగ్రెస్ అధిష్టానం, రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి వ్యక్తికి మద్దతిచ్చే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పార్టీకి రాజీనామా చేస్తాం.. కానీ.. శ్రీనివాస్‌రెడ్డి తరఫున పనిచేయం. ఆయన కనీస గౌరవం ఇవ్వడని.. అల్లిగాడు, మల్లిగాడు అని మాట్లాడుతాడని మండిపడ్డారు. భారత్ జోడో యాత్రలో పారాచ్యూట్ నేతలకు టికెట్ ఇవ్వమని చెప్పిన రాహుల్‌గాంధీ.. ఇప్పుడు ఎలా ఇచ్చారో చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్, బోథ్ అభ్యర్థులను మార్చకపోతే పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నుంచి అనుకూలమైన నిర్ణయం రాకపోతే మాజీ మంత్రి రామచంద్రారెడ్డి అల్లుడు సంజీవరెడ్డి రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తారని స్పష్టం చేశారు. కాగా.. బోథ్‌లో కూడా వన్నెల అశోక్‌కు టికెట్ కేటాయిచడంపై నరేశ్ జాదవ్, ఆడే గజేందర్ ఆధ్వర్యంలో ఇచ్చోడలో భారీ ర్యాలీ నిర్వహించి నిరసనలతో హోరెత్తించారు. *- ఆదిలాబాద్, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ)*

### ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తకు టికెట్ ఎలా ఇస్తారు?



దశాబ్దాలుగా జెండాను మోస్తున్న వారిని కాదని, కాంగ్రెస్ పార్టీ ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తకు టికెట్ ఎలా కేటాయించింది. హస్తం అధిష్టానం అమ్ముకుంటే.. ఎన్ఆర్ఐ కంది శ్రీనివాస్‌రెడ్డి టికెట్ కొన్నాడు. శ్రీనివాస్‌రెడ్డి.. గతంలో తాను చనిపోతే ఆర్‌ఎస్‌ఎస్ కండువా కప్పాలని అన్నాడు. అటువంటి వ్యక్తి తరఫున మేం పని చేసే ప్రసక్తే లేదు. అవసరమైతే పార్టీని వదులుకుంటా తప్పా శ్రీనివాస్‌రెడ్డి అభ్యర్థికి మద్దతు ఇవ్వను.

*- ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్*

### రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకున్నాడు..



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం డబ్బులుంటేనే రాజకీయం చేయాల్సిన దుస్థితి సృష్టించింది. ఈ ఉద్దేశంతోనే టికెట్ల కేటాయింపు జరిగింది. ఢిల్లీలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకున్నాడు. నేను ఆదిలాబాద్ నియోజకవర్గ కార్యకర్తలు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటా.

*- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత*



ఇచ్చోడ మండలకేంద్రంలో ర్యాలీ తీస్తున్న కాంగ్రెస్ నాయకులు